ప్రజాశక్తి

సోమవారం 5 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మిల్లర్లే మాస్టర్లు..!

- ధాన్యం కొనుగోలులో వారే కీలకం కానున్నారా?
- ప్రేక్షక పాత్రకే రైతు భరోసా కేంద్రాలు
- మరో వారంలో చేతికి వరి ధాన్యం
- తేమ శాతం తగ్గింపునకు రైతుల పాట్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో వరికోతలు ప్రారంభమయ్యాయి. మరో వారంలో రైతుల చేతికి ధాన్యం వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందా? లేదా అనే దానిపై రైతుల్లో సంశయం నెలకొంది. కనీస మద్దతు ధర 'ఎ' గ్రేడుకు ధాన్యానికి క్వింటాళ్ రూ.2060, సాధారణ రకానికి రూ.2040గా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ ధరలకు విక్రయించాలంటే రైతులు నూర్పిడి తరువాత ధాన్యం ఆరబెట్టుకు రావాలి. ఆరబెట్టుకునేందుకు రైతులకు చాలా వరకు స్థలాలులేవు. పొలాల్లో ఆరబెట్టుకునే అవకాశం లేక చాలా మంది

2లో

వార్త మెయిన్‌లో

అనుసంధాన సేద్యం మేలు

రెండోరోజు కొనసాగిన అగ్రిటెక్-2022 సదస్సు

వరి దిగుబడులపై వానల దెబ్బ

- వర్షాలకు దెబ్బతిన్న గ్రామాల్లోనే దిగుబడి తగ్గుదల
- ముమ్మరంగా పంటకోత ప్రయోగాలు
- కొనసాగుతున్న వ్యవసాయ కమతాల గణన
- ప్రజాశక్తితో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖాధికారి శేషశ్రీ

8 లో

జావాబులే కాదు.. ప్రశ్నలూ రాయాలి..!

4 లో

అమృతమూర్తికి అరుణాంజలి

మంచి మనిషి,
అందరికీ సన్నిహితులు,
ఉపాధ్యాయ ఉద్యమంలో
పనిచేసి నంబూరు గ్రామంలో
సిపిఎం అభివృద్ధికి
కృషిచేసిన సిపిఎం సీనియర్
నాయకులు, అమరజీవి
కామ్రేడ్ జొన్నల కోటిరెడ్డి గారి
మృతికి సంతాపం తెలియజేస్తూ...
వారి కుటుంబసభ్యులకు
ప్రగాఢ సానుభూతి
తెలుపుతూ...

కీ॥శే॥ కా॥ జొన్నల కోటిరెడ్డి గారు
జననం: 30-06-1936 మరణం: 25-11-2022

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
పెదకాకాని మండల కమిటీ, గుంటూరుజిల్లా

అరుణాంజలి

UTF

స్నేహశీలి, సేవాతత్పరులు, వివాద రహితులుగా పేరొందిన, ప్రజోపకారం, విద్యాభివృద్ధే ఊపిరిగా విద్యనందించిన జీవితాంతం పార్టీ నిర్మాణమే ధ్యేయంగా జీవించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) ఉద్యమ స్థాపకులలో ఒకరు, మంగళగిరి ఏరియా పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన, సిపిఎం నంబూరు గ్రామ శాఖ కార్యదర్శిగా సేవలందించిన, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపిన మీరులేనిలోటు మాకు తీరనిది. మీ ఆదర్శాలను, విలువలను ఆదర్శంగా తీసుకొని మా భవితకు బాటలు వేసుకుంటూ... అనునిత్యం మిమ్ములను స్మరించుకుంటామని తెలుపుతూ... శ్రద్ధాంజలి ఘటిస్తూ...

భార్య కామ్రేడ్ జొన్నల సుశీల

కుమార్తెలు
భీమిరెడ్డి విజయలక్ష్మి, ఉయ్యూరు శారద
మరియు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు
పెదకాకాని మండలం, గుంటూరుజిల్లా

కీ॥శే॥ కామ్రేడ్ జొన్నల కోటిరెడ్డి గారు
జననం: 30-06-1936 మరణం: 25-11-2022

సంస్మరణ సభ :
ది.5-12-2022 తేదీ ఉదయం 10 గం.లకు నంబూరులోని జెండాచెట్టు వీధిలోని నన్నపనేని కళ్యాణమండపంలో జరుగును.

వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శికి సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శిగా గుంటూరుకు చెందిన సమీఉల్లాహ్ బేగ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్‌పేటలో ఆయనకు ఆదివారం ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న భూములను కాపాడతానని, నీరు పేద ముస్లింలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు మైనారిటీలకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన మైనార్టీలకు రుణాలు అందించటంలో చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు రహమాన్ బేగ్, అఫ్సర్, హాజీ రహంతుల్లాహ్, ముజీబ్ బేగ్, సైఫ తుల్లాహ్‌పాల్గొన్నారు.

జయహో బిసి నినాదాన్ని కాపీ కొట్టిన వైసిపి

ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గతంలో టిడిపి చేపట్టిన జయహో బిసి నినాదాన్ని వైసిపి కాపీ కొట్టిందని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. ఆదివారం తెదేపా జిల్లా బిసి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. బిసిలను వివిధరూపాల్లో అణచి వేస్తున్న జగన్ బిసిలను ఉద్ధరిస్తారా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లు తగ్గించి 16,800 మందికి పదవులు రాకుండా చేశారని, బిసిల సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించారని తెలిపారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో బలహీనవర్గాలకు మొండి చెయ్యి చూపించారని అన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా జగన్ పాలనలో ఇదేం ఖర్మరా అని బోరుమంటున్నారని అన్నారు. బిసిలకు వైసిపి చేసిందేమీ లేదన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు ఒక్కరు అయినా ఒక్క బిసికి కనీసం రూ.5 లక్షలు రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్ర టిడిపి పిలుపు మేరకు 3 రోజులు ఇదేం ఖర్మ మన బిసిలకు కార్యక్రమాన్ని విజయవంతం చేసి వైకాపా ప్రభుత్వానికి బిసిల సత్తా చాటాలని కోరారు. జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 5న మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట నిరసన, 6న నియోజకవర్గం స్థాయిలో, 7న జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్‌ల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా గౌడ సాధికార సమితి కన్వీనర్ బత్తిన శంకర్, ఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గాలి సతీష్, గుడిపల్లి నవీన్, మేకపోతుల సోమశేఖర్ పాల్గొన్నారు.

అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తున్న పురుషోత్తమరావు, మాధురీ లక్ష్మణ్

'సంకీర్తన' ఆధ్వర్యంలో అన్నమయ్య ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన సంకీర్తన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో అన్నమయ్య ఆరాధనోత్సవాలు నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.పురుషోత్తమరావు సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాయని మాధురీ లక్ష్మణ్‌తో కలిసి ఆయన అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. ఎంతో ప్రాచుర్యం పొందిన అన్నమయ్య కీర్తనలు, వాయిద్య సహకారం సంగీత ప్రియులను ఆకట్టుకున్నాయి. సంస్థ 6వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ పురుషోత్తమరావు చెప్పారు. కార్యక్రమంలో ఆంజనేయ శాస్త్రి, శ్రీరంగసుధ, డాక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు మరింత కఠినతరం

- హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు తప్పనిసరి
- అతిక్రమించిన వారికి భారీ పెనాల్టీలు
- విధిగా పాటించాలంటున్న అధికారులు

ఫిట్‌నెస్‌కోసం వచ్చిన వాహన పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

రోజురోజుకూ రవాణా శాఖ నిబంధనలను మరింత కఠినతరం చేస్తోంది. వాటిని పాటించని వారిపై కొరడా ఝుళిపిస్తోంది. భారీగా అపరాద రుసుం విధించి, ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఆటోలు, లారీలు, టిప్పటర్లు, ద్విచక్రవాహనాలు, వీటికి తోడు ప్రజా రవాణాలో కీలకంగా ఉన్న ఆర్టీసీ బస్సులకు సైతం నిబంధనలు పాటించాల్సిందేనని, లేకుంటే జరిమానా తప్పదని అధికారులు చెబుతున్నారు.

తెనాలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పరిధిలో తెనాలి, కొల్లిపర, చేబ్రోలు, పొన్నూరు, కాకుమాను మండలాలున్నాయి. ఆయా మండలాల్లో వాహనాల తనిఖీలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు, ప్రభుత్వానికి ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలను కఠినతరం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. వాహనదారులు పాటించాల్సిన నిబంధనలలో ముఖ్యంగా రవాణా వాహనాలు ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతి ఉండాలి. అలాగే వాహనానికి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, ట్యాక్స్ చెల్లింపు, వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్, డ్రైవర్‌కు లైసెన్స్ విదిగా ఉండాలి. అలాగే కారు, ద్విచక్ర వాహనాలను నడిపే వారికి లైసెన్సు వాహనం రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్, కారు నడిపే వారికి సీట్‌బెల్టు వినియోగంలో ఉండాలి. ఈ నిబంధనలు పాటించని వారికి చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

భారీగా అపరాధరుసుం విధింపు..

రవాణా శాఖ నిబంధనలు పాటించని వారిపై తీసుకునే చర్యలు, వాటిపై విధించే అపరాధ రుసుం వివరాలు.. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5వేలు, వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోతే రూ. 2వేలు, రవాణా వాహనాలకు పర్మిట్ లేకపోతే రూ.10వేలు, ఇచ్చిన పర్మిట్‌కు విరుద్ధంగా వాహనాన్ని ఉపయోగిస్తే రూ.10వేలు, ఫిట్‌నెస్ లేకుంటే చిన్న వాహనాలకు రూ.2వేలు, పెద్ద వాహనాలకు రూ.5వేలు, ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించకుంటే రూ.1000 అపరాధ రుసుం విధిస్తారు. వాహనాన్ని ఆపి ఫైన్ విధించే అవకాశం లేకుంటే, నేరుగా పోస్ట్ ద్వారా చలానా వస్తుంది. ఇక మొత్తంగా బైక్‌కైతే రూ.9500, ఆటోకైతే రూ.20వేల వరకూ ఫైన్ విధించే అవకాశం ఉంది.

హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ తప్పనిసరి

వాహన చోదకులు నెంబర్ ప్లేట్ల(హెచ్‌ఎస్‌ఆర్‌పి) ఏర్పాటులో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ప్రతి వాహనానికి ఉండాలని రవాణాశాఖ నిర్ధేశించింది. ఆర్టీసీతో అన్ని వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్‌పి తప్పనిసరని అధికారులు చెబుతున్నారు. వాహనం నెంబరు స్కాన్ చేయగానే ఆ వాహనం వివరాలు క్షణాల్లో తెలుసుకునేలా హెచ్‌ఎస్‌ఆర్‌పి ఉపయోగపడుతుంది.

నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందే

టి.రాఘవరావు, ఎంవిఐ, తెనాలి

రవాణా శాఖ నిబంధనలు తప్పని సరిగా పాటించాల్సిందే. దీనిలో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలనే బేదం లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే వసూలు చేసే అపరాద రుసుం వివరాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నాం. ముఖ్యంగా రవాణా వాహనాలు పరిమితికి మించిన లోడుతో వెళుతున్నాయి. వీటిపై దృష్టి సారించాం. అలాగే ట్యాక్స్‌లు చెల్లించకుండా అనధికారికంగా దాదాపు 500 ట్రాక్టర్లు తిరుగుతున్నట్లు సమాచారం ఉంది. దాడులు నిర్వహిస్తాం. అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తాం..

మిల్లర్లే మాస్టర్లు..!

(మొదటి పేజీ తరువాయి)

రైతులు కుప్పలు వేసి నూర్పిడి వచ్చే ఏడాది మార్చి తరువాత చేద్దామన్న ఆలోచనలో ఉన్నారు. దీంతో డెల్టాలో ఇప్పుడిప్పుడే రైతులు కుప్పలు వేయడం ప్రారంభించారు.

మరోవైపు వాతావరణం కూడా అనుకూలంగా లేదు. ఆకాశం మేఘావృతమై ఉంటోంది. ఎప్పుడు వర్షాలు వస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు కోసి కుప్పలు వేయడానికి సిద్ధపడుతున్నారు. ధాన్యం విక్రయంలో గతేడాది ఎదురైన కష్టాలే ఈ ఏడాది రైతులకు ఉత్పన్నం అవుతాయని రైతులు చెబుతున్నారు. కనీస మద్దతు ధరకు రైతుల నుంచి రైతు భరోసా కేంద్రా (ఆర్‌బికే)ల ద్వారా కొనుగోలు చేసేది మిల్లర్లు కావడం గమనార్హం. 155 ఆర్‌బికేలకు 78 రైసు మిల్లర్లను అనుసంధానం చేశారు. ఆర్‌బికెల ద్వారా కొంటున్నామని చెబుతున్నా మిల్లర్ల ఆంక్షలు కీలకం కానున్నాయి. లేదంటే తాము చెప్పిన ధరకే కొనాలని హుకుం జారీ చేస్తారు. ఈ సందర్భంలో ఆర్‌బికేలు ప్రేక్షకపాత్ర పోషిస్తాయి.

గత సీజన్‌లో ఆర్‌బికెల సిబ్బంది మిల్లర్లకు ఏజెంట్లుగా వ్యవహరించారనే విమర్శలు కూడా వచ్చాయి. గత సీజన్‌లో కనీస మద్దతు ధర ఏమాత్రమూ ఇవ్వకుండా తేమ శాతం బూచిగా చూపి 75 కిలోల బస్తా రూ.1100కే కొనుగోలు చేశారు. రైతులకు బస్తాకు రూ.1100 నగదు చెల్లించి ఆర్‌బికే ద్వారా కొనుగోలు చేసినట్టు రికార్డుచేసి రైతుల ఖాతాల్లో సొమ్ము జమపడిన తరువాత మిగతా సొమ్ము రైతులు మిల్లర్లకు తిరిగి చెల్లించేలా అంతర్గత ఒప్పందాలు జరిగాయి. ఈ ఏడాది మద్దతు ధర స్వల్పంగా పెరిగింది. జిల్లాలో 'ఎ' గ్రేడు ధాన్యం (బిపిటి) అత్యధికంగా పండిస్తారు. ఈ ఏడాది ప్రభుత్వం 'ఎ' గ్రేడు ధాన్యానికి క్వింటాళ్ రూ.2060 మద్దతు ధరను ప్రకటించింది. ఈ మేరకు 75 కిలోల బస్తా రూ.1545కు కొనుగోలు చేయాల్సి ఉంది. తేమ 17 శాతం కంటే తక్కువగా ఉంటే ఈ ధర లభిస్తుంది. అంతకంటే ఎక్కువ ఉంటే క్వింటాలుకు రూ.300 నుంచి రూ.400 వరకు ధర తగ్గిస్తారు. ఆరబెట్టుకునే అవకాశం లేని వారు మాత్రం అయినకాడికి అమ్ముకోక తప్పని సరి పరిస్థితులు నెలకొన్నాయి. తేమశాతం ఎక్కువగా ఉందంటూ ధర తగ్గించడమే కాకుండా 4 కిలోల తరుగు కింద ఉచితంగా తీసుకోవడం మిల్లర్లుకు పరిపాటిగా మారింది.

జిల్లాలో ఈ ఏడాది 5.60 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేశారు. 1.40 లక్షల టన్నుల బియ్యంను పౌరసరఫరాల శాఖ సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లాలోని 153 ఆర్‌బికేలు, 109 కొనుగోలు కేంద్రాల ద్వారా అధికారులు ఏర్పాట్లుచేశారు. ఇప్పటికే రైతులకు రెండు లక్షల గోతాలు, తేమ నిర్ధారణ యంత్రాలు, ఇతర పరికరాలు కేంద్రాలకు పంపించామని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజరు జి.లక్ష్మీ తెలిపారు.

సంక్షేమం ముసుగులో దోపిడి

ప్రజాశక్తి-తెనాలి

వైసిపి ప్రభుత్వం సంక్షేమం ముసుగులో చేస్తున్న దోపిడిని ప్రజలకు వివరించేందుకే 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టినట్లు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 30వ వార్డులో ఆయన పర్యటించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరగారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత దోపిడీ పెరిగిపోయిందన్నారు. ఇసుక, మద్యం, మట్టి మాఫియాతో అక్రమార్జనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిత్యావసరాలు ధరలు పెంచి, పన్నులభారం మోపి పేదలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వైసిపికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపికి ఇదే ఆఖరి ఛాన్స్

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలో ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న షేక్ జబీన్

వైసిపి ప్రభుత్వానికి ఇచ్చిన ఒక్క ఛాన్స్ లాస్ట్ చాన్స్ అని చిలువూరు వన్ ఎంపీటీసీ షేక్ జబీన్ అన్నారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం చిలువూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జగనుకు హటావో ,బాబుకు బచావో, లోకేష్ కు జీతాఓ నినాదాలతో కార్యక్రమంలో ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నజీర్ అహ్మద్. గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ గని, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి నిజాముద్దీన్,మండలపార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, గ్రామ పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు 3
సోమవారం 5 డిసెంబర్ 2022

లారీని ఢీ కొట్టిన కారు- ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని రొంపిచర్ల సమీపంలో అద్దంకి-నార్కేట్‌పల్లి హైవే పై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది.హైదరాబాద్ నుండి కనిగిరి వైపు వెళ్తున్న లారీని వెనుక వైపు నుండి కారు ఢీ కొట్టింది. నార్లపాటి ప్రసాదు(45), నార్లపాటి మల్లికార్జున (45) లుఅక్కడిక్కడే మృతి చెందారు. మిగిలిన చంగల్ రావు, హరికృష్ణ, నవ రెడ్డి ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 వాహనం ద్వారా నరసరావుపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ఎస్సై కేసు నమోదు చేసిపర్యవేక్షిస్తున్నారు

పాము కాటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన పూలకాన చంద్ర శ్రీకాంత్‌రెడ్డి(25) పాముకాటుకు గురై ఆదివారం మృతి చెందాడు.వేమవరంలోని తన ఇంటికి దగ్గరలో ఉన్న తన కౌలు పొలంలో గేదెలకు జొన్న మేత కోయిస్తుండగా ఆదివారం ఉదయం అతన్ని పాము కాటేసింది. నోటి వెంట నురగ వస్తుండటంతో అతని తండ్రి, చుట్టుపక్కల వారు వైద్యం కోసం కారులో గుంటూరు తీసుకు వెళుతుండగా రేపూడి మార్కెట్ యార్డు వద్దకు వచ్చేసరికి మృతి చెందాడు. అతని తండ్రి పులకాన శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు ఫిరంగిపురం ఎస్సై శ్రీ లక్ష్మీ నారాయణరెడ్డి కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలానికి వెళ్లి శవ పంచ నామా నిర్వహించినారు. శ్రీకాంత్‌రెడ పి.జీ చదువుకొని ప్రస్తుతం గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ లో టికెట్ కౌంటర్ వద్ద ప్రైవేట్‌గా కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం చేస్తున్నాడు.

గొడవర్రులో ప్రహరీ కూల్చివేత

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

మండలంలోని గోడవర్రులో శనివారం అర్ధరాత్రి వక్ఫ్ బోర్డ్‌కు చెందిన 60 సెంట్ల స్థల ప్రహరీని గ్రామంలోని కొందరు వ్యక్తులు కూల్చివేశారు. గతంలో ఈ స్థల వివాదంలో కోర్ట్ తీర్పు ముస్లిమ్‌లకు అనుకూలంగా రావడంతో తట్టుకోలేక గ్రామంలో కొందరు కలిసి అర్ధరాత్రి కరెంటు తీసివేసి స్థలం చుట్టూ నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను, జనాజా రూమ్‌ను పగలగొట్టారు. పొన్నూరు వైసీపీ సీనియర్ మైనారిటీ నాయకులు షేక్ నాజర్ గోడవర్రు గ్రామ ముస్లిమ్ మత పెద్దలతో సంఘటన స్థలాన్ని పరిశీలించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర మైనారిటీ ప్రభుత్వ సలహదారులు షేక్ జియా వుద్దీన్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు అమీర్ సాబ్ బాషా, పొన్నూరు ముఫ్తి అబ్దుల్లా , షేక్ ఖయ్యూమ్ , షేక్ కరీమ్ , మయూరి అబ్దుల్లా, సయ్యద్ అల్లభక్షి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల వద్ద ఆందోళన

ప్రజాశక్తి - వినుకొండ:సీపీఐ ఆధ్వర్యంలో వినుకొండ లోని టిడ్కో గృహాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలన్నీ ఎనభై శాతం పూర్తయి గత నాలుగేళ్లుగా ఆ గృహా లను ఎవరు పట్టించుకోనందు వల అవి పూర్తిగా పాడైపోయి పరిస్థితికి వస్తున్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో తాను అధికారం లోకి వస్తే టిడ్కో గృహాలను ఒక రూపాయి కూడా కట్టించు కోకుండా లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకవడం లేదని విమర్శిం చారు. ఇల్లు కట్టుకోవడానికి ఒక్కొక్క లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 5 న రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవిందబాబు,నల్లపాటి రాము

కుంటుపడ్డ రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-నరసరావుపేట

వైసిపి హయాంలో రాష్ట్రాభివృద్ధి కుంటు పడిందని, రాష్ట్ర ప్రజలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అంటూ ఆందోళన చెందుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము అన్నారు. ఆదివారం స్థానిక 9వ వార్డులో 'ఇదేం కర్మ మన రాష్ట్రానిక' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధపాలనను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధి టిడిపి ద్వారానే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

ప్రజాశక్తి-ఈపూరు

ప్రజా సమస్యల పరిష్కారంలో వైసిపి విఫలం చెందిందని పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని బోడేశంభునివారిపాలెంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులతో కలిసి 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పల్నాడు టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నర్రా కిషోర్, అయినాల కోటేశ్వరరావు, ఎం.రామకృష్ణ, తిరుమలశెట్టి బాలయ్య పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

రాజధాని ఒకటే ఉండాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఒకటే రాజధాని ఉండాలని అది అమరావతి మాత్రమేనని మండలంలోని పరస గ్రామస్తులు టిడిపి బృందానికి తెలిపారు. మండలములోని పరసలో ఆదివారం 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు.

చింతలతండాలో 'ఇదేమి కర్మ'

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం చింతల తండాలో ఆదివారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు వీరా స్వామి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను వైసిపి ప్రభుత్వం దోపిడీ చేస్తోందని, వైసీపీ పాలనలో ప్రజలు పన్నుల భారంతో అల్లాడుతున్నారని అన్నారు.

చింతల తండాలో టిడిపి నాయకుల ప్రచారం

తిరోగమనంలో రాష్ట్రం

టిడిపి పశ్చిమ ఇన్చార్జి కోవెలమూడి

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

అభివృద్ధికి నోచుకోక రాష్ట్రం తిరోగమనలో పయనిస్తుందని టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర ఆరోపించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 39వ డివిజన్‌లో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పథకాలను నిలిపివేసి, పారిశ్రామిక వేత్తలను తరిమి వేయడం వల్ల రాష్ట్రం 20 ఏళ్లకి వెనక్కి వెళ్లిందని ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తినేని రాజేష్ , సింగం శెట్టి వీరయ్య, రుస్తుంబాబు పాల్గొన్నారు.

పెళ్లి విషయంలో మనస్పర్థలు : డీఎస్పీ

ప్రజాశక్తి-రొంపిచర్ల

రొంపిచర్ల మండలం తుంగపాడు వద్ద జరిగిన ప్రేమ జంటపై దాడి వ్యవహారంపై నరసరావుపేట రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి వివరాలు తెలిపారు. శారద, పాపారావు గత ఐదేళ్లుగా ప్రేమించుకున్నారు. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేసి ఇరువురి తల్లిదండ్రులను బైండోవర్ చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు-నల్లచెరువు
1st ఫ్లోర్, ప్రవీణ్ ప్లాజా, తాలూక ఆఫీస్‌ఎదురు, రేపల్లె.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1007.55 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

ఐ.పి నెం 40/2022.

బిట్వీన్..
(1) కాకుమాను నరేష్.. .... పిటీషనర్.
మరియు
1) కనమర్లపూడి ఆంజనేయులు.
2) కొలిశెట్టి సాంబశివరావు.
3) ఆత్మకూరి వెంకట కృష్ణారావు.
4) ఈచూరి అనురాధ.
5) తడికమల్లు వీరాంజనేయులు .... రెస్పాండెంట్లు.

పై నెంబర్ ఇన్సాల్వెన్సీ పిటిషన్ లో రెస్పాండెంట్లకు పిటిషనర్ ఇవ్వవలసిన బాకీలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉండి సదరు పిటిషనర్ ను తనను ఇన్సాల్వెంట్ గా ధ్రువీకరించమని పిటిషను దాఖలు చేసినందున సదరు ఇన్సాసాల్వెన్సీ పిటిషన్ చూపబడిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకనూ పిటిషనర్ ఎవరైనా ఇతరులకు బాకీ ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 16-12-2022 న ఉదయం 10.30 గం.ని లకు ప్రత్యక్షంగా కానీ మీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 16-12-2022.

ఇట్లు..
S.G.S.P నాగేశ్వరరావు.
పిటిషనర్ తరపు న్యాయవాది.
నరసరావుపేట. పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

ఐ.పి నెం 38/2022

బిట్వీన్..
(1) లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి.
(2) కోటా రాధాకృష్ణా రెడ్డి.. .... పిటీషనర్లు.
మరియు
(11) పొందుగుల బ్రహ్మారెడ్డి.
(12) దువలం చిన్న సుబ్బారెడ్డి. . .. రెస్పాండెంట్లు.

పై నెంబర్ లో పిటిషనర్లు ఇందలి 1 వ రెస్పాండెంట్ తీసుకున్న ప్రామిసరీ నోటు బాకీలు గురించి.
ఋణదాత..

పిటిషనర్లు ఇందలి రెస్పాండెంట్ల పైన పై నంబర్ ఐ.పి దావా దాఖలు చేస్తూ సదరు ఐ.పి షెడ్యూల్ లో చూపబడిన 1,2 నెంబర్ ఆస్తుల పైన ఉన్న రిజిస్ట్రార్ డాక్యుమెంట్ ను రద్దు పరచమని మరియు 1 వ రెస్పాండెంటును ఇన్సాల్వేన్సీ గా ధ్రువీకరించమని దాఖలు చేసిన పిటిషన్ లో చూపిన వారు కాకుండా ఇంకనూ ఎవరైనా 1వ రెస్పాండెంట్ డబ్బు బాకీ ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 16-12-2022 వ తేదీన ఉదయం 10.30 గం.ని లకు కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ మీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.
వాయిదా తేదీ. 16-12-2022.

ఇట్లు..
S.G.S.P నాగేశ్వరరావు.
పిటిషనర్ తరపు న్యాయవాది.
నరసరావుపేట. పల్నాడు జిల్లా.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మాదాల వెంకట నాగేంద్రరావు S/o వెంకట తిమ్మయ్య R/o వసంతరాయపురం D.No.7-19-160, మెయిన్ రోడ్డుకు చెందిన Fedaral Bank, Arundalpet 14th line, Guntur. Bank Account సంబంధించిన Cheque Book, Bank A/C.16710100040225 ఈ Account కు సంబంధించిన Cheque Book No's.10077061 to 10077070 మరియు 10084141 to 10084160 వరకు గల చెక్కులు Empty Promissory Notes, Empty Non-Judicial Stamps ను నాక్లయింటు నుండి బలవంతంగా కొండా రామచంద్రారెడ్డి S/o రామకోటిరెడ్డి R/o శివారెడ్డి పాలెం తీసుకోని ఉన్నాడు. ఇతనిపై Arundalpet Police Stationలో FIRఅయి ఉన్నది. FIR No.436/2022 నమోదు కాబడి ఉన్నది. అదేవిధంగా అతనిపై Sub-Court లో Civil దావా జరుగుతున్నది. పైన చూపించు Numbers గల చెక్కులను రామచంద్రారెడ్డి గాని అతను తరుపు ఎవరైన తీసుకొనిన యెడల నాకుగాని, నా క్లయింటు గాని వారంలోపులలో అందచేయవలెను. ఇతను నుండి Cheque Bookగాని Empty Stamps తీసుకొనిన యెడల అవి చెల్లనేరవు. అట్టివారిపై Criminal Action తీసుకొనబడును. నా క్లయింటు ఇంతవరకు IIFL సంస్థలో తప్ప ఏ ఇతరసంస్థలలోగాని ప్రవేటు వ్యక్తులు వద్ద గాని ఏ ఇతర సంస్థల వద్దగాని ఎటువంటి అప్పులు తీసుకొనలేదు. మా క్లయింటు పేరు మీద ఎవరైన అప్పులు గాని తీసుకున్న యెడల వారిపై Criminal Action తీసుకొనబడును. నా క్లయింటు Accountను కూడా 29-10-2022 Close చేసిఉన్నారు. ఈ బ్యాంకుల్లో నా క్లయింటు తరుపున లావాదేవులు జరిపిన Criminal Actions తీసుకొనబడును.

ఇట్లు
M.SURESH BABU,M.A., L.L.B,
ADVOCATE,
D.No.6-30-124, Near Tagore Statue,
10/4, Arundalpet,Guntur-522002,
Andhra Pradeh, Cell No.9642676271.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభకు రెంటపాళ్ల అరిసెలు

సిద్ధం చేస్తున్న వ్యవసాయ కార్మికులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలకు రెంటపాళ్లలోని వ్యవసాయ కార్మికులు అరిసెలు సిద్ధం చేస్తున్నారు. మహాసభలకు హాజరయ్యే ప్రతినిధులకు అందించేందుకు గాను వీటిని ఇక్కడి నుండే తయారు చేసి పంపిస్తున్నారు.

జోరుగా గడ్డి మందు విక్రయాలు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

నిషేధిత గడ్డిమందు, బయో మందులను మండలంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతి పొందిన షాపుల వారూ నిషేధిత గడ్డి మందులు అమ్ముతున్నట్లు సమాచారం. గడ్డి మందు వాడకం వల్ల దుష్ప్రభావాలు ఎక్కువని అధికారులే చెబుతున్నా వాటిని నియంత్రించడంలో మాత్రం చొరవ కనిపించడం లేదు. మరోవైపు బిల్లులు లేకుండా పురుగుమందులు, విత్తనాలు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ శాఖాధికారి అరుణను వివరణ కోరగా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, సమాచారం అందింతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బయో మందుల అమ్మకాల్లో కోర్టు ఉతర్వులున్న దుకాణాదారులే విక్రయించాలని పేర్కొన్నారు. బిల్లులు లేకుండా పురుగుమందు అమ్మితే ఉపేక్షించబోమని చెప్పారు.

జవాబులే కాదు.. ప్రశ్నలూ రాయాలి..!

- విద్యార్థులకు వాట్సప్ ప్రశ్నా పత్రాలు
- బోర్డు మీద రాసిన వాటిని చూసి రాసుకోవాల్సిన దుస్థితి
- ఏకోపాధ్యాయ పాఠశాలల్లో మరీ అవస్థలు
- పరీక్షల నిర్వహణపై వెల్లువెత్తుతున్న విమర్శలు

ప్రజాశక్తి - ఈపూరు

పరీక్షలంటే సాధారణంగా ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రం ఇస్తారు. దాని ఆధారంగా విద్యార్థులు జవాబు పత్రంలో సమాధానాలు రాస్తారు. ఇదంతా గతం.. అయితే ఇప్పుడు ప్రభుత్వం కొత్త పద్ధతిని తెచ్చింది. శుక్రవారం నుండి ప్రారంభమైన పార్మేటివ్-2 పరీక్షల్లో విద్యార్థుల చేతికి ప్రశ్నాపత్రం ఇవ్వలేదు. బోర్డుపై ఉపాధ్యాయులు ప్రశ్నలు రాశారు. వాటిని విద్యార్థులు తెల్లకాగితంపై నోట్ చేసుకొని జవాబులు రాయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పరీక్ష విధానంతో విద్యార్థులలో ఆందోళన నెలకొంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో సుమారు 30,5604 లక్షల మంది విద్యార్థులు పార్మేటివ్-2 పరీక్షలు రాస్తున్నారు. రోజుకు రెండు పరీక్షలు చొప్పున 1 నుండి 5 వ తరగతుల విద్యార్థులకు ఉదయం, మధ్యాహ్నం రెండు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నమే రెండు పరీక్షలు, 9,10 తరగతుల విద్యార్థులకు ఉదయం పరీక్షలు నిర్వహిస్తున్నారు. నవంబర్ లో జరిగిన ఫార్మేటివ్-1పరీక్ష ప్రశ్నాపత్రాలను విద్యాశాఖ పంపిణీ చేసింది.

వాట్సాప్‌లోప్రశ్నాపత్రం

ప్రస్తుతం పార్మేటివ్-2 పరీక్షలకూ ఒకే ప్రశ్నాపత్రం ఉండాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకొంది. పరీక్ష ప్రారంభమయ్యే గంట ముందు ప్రధానోపాధ్యాయుని వాట్సాప్‌నకు ప్రశ్నాపత్రం వస్తుంది. ఉదయాన్నే ఆయా ఉపాధ్యాయులకు వాట్సాప్‌నకు పంపితే వారు సెల్‌ఫోన్‌లో ప్రశ్నలను తరగతి గదుల్లోని బోర్డుపై రాస్తారు వాటిని విద్యార్థులు నోట్ చేసుకొని సమాధానాలు రాయాలి.

విద్యార్థుల అవస్థలు

నూతన పరీక్ష విధానంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. బోర్డుపై ప్రశ్నలు రాయటానికి, సమాధానాలు రాసేందుకు సమయం సరిపోక అసంపూర్తిగా సమాధాన పత్రాలు అందజేస్తున్నారు. ఒకింత విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. తెల్లకాగితాలు విద్యార్థులే తెచ్చుకోవాల్సి రావడంతో దుకాణాల వద్దకు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. ఇవేం పరీక్షలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల అగచాట్లు

ఒకే ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులకు సంబంధించి ప్రశ్నాపత్రాలు బోర్డుపై రాయడం, విద్యార్థులు తెల్ల కాగితాలపై సమాధానాలు రాసుకునేలా పర్యవేక్షించడం కష్టంగా మారింది. ప్రశ్నాపత్రాల్లోని బొమ్మలను బోర్డుపై గీయడం ఉపాధ్యాయులకు కత్తిమీద సాములా మారింది. లాంగ్వేజ్ సబ్జెక్టులలో పేరాగ్రాప్ తరహా ప్రశ్నలు ఉండటంతో బోర్డు మీద రాయడానికే ఎక్కువ సమయం పడుతుదంని ఉపాధ్యాయుల తెలిపారు. మండలంలోని అగ్నిగుండాల, అంగలూరు, ఎర్రబాలెం, ఎ.ముప్పాళ్ల తదితర గ్రామాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. ఇక్కడ ఉపాధ్యాయులకు పరీక్షల నిర్వహణ కత్తిమీద సాములా మారింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి సీబీఏ పరీక్షలకు ఓఎంఆర్ విధానం ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఫార్మేటివ్ పరీక్షల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మాదిరి ప్రశ్నాపత్రాలు విద్యార్థులకు అందజేసి పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్‌కు ఘన సన్మానం

'బహుముఖ కళా ప్రపూర్ణ' బిరుదు ప్రదానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ చిత్రకారుడు, యునెస్కో అవార్డు గ్రహీత వజ్రగిరి జస్టిస్, ఆయన సతీమణి బ్యులా దంపతులను పట్టణానికి చెందిన వివిధ కళారంగ సాహితీ సేవ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా మాతంగి సాంబశివరావు అధ్యక్షత ఏర్పాటు చేసిన అభినందన సభలో సీనియర్ న్యాయవాది, ఉషోదయ కళా పరిషత్ వ్యవస్థాపకులు పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ ఎందరో చిత్రకారులు వారి గీసిన చిత్రాలు నేటికీ ఆ చిత్రాలతో పాటు వారు కూడా ఘన కీర్తిని పొందారు అన్నారు. వారి జాబితాలోకి అతిపిన్న వయస్కుడైన వజ్రగిరి జస్టిస్ గుర్తింపు పొందటం గొప్ప విషయమని, ఆయన సత్తెనపల్లి పట్టణ వాసి కావడం గర్వకారణమని అన్నారు. జస్టిస్ గీసిన చిత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం ఆయన చిత్రాల గొప్పతనానికి నిదర్శనమని చెప్పారు. జస్టిస్ గీసిన 'ఎంకి' చిత్రం తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. చిత్రకారుని ఆలోచన పొరల నుండి ఉద్భవించిన చిత్రం చెప్పే అర్థాలు ఎన్నో ఉంటాయని, ఒక్కో చింత్రంలోని ఒక్కో భంగిమ సమాజానికి హితవు చెప్పేలా ఉంటాయని అన్నారు. అందుకే సృష్టికి ప్రతి సృష్టి చేసే ఘనత కారుడికే దక్కుతుందని, అలాంటిచిత్ర కళకు జస్టిస్ వారసుడు కావటం మంచి విషయమని అన్నారు. అనంతరం పలువురు వక్తలు జస్టిస్ చిత్రకళపై మాట్లాడారు. జస్టిస్‌కు 'బహుముఖ కళా ప్రపూర్ణ' బిరుదును నిర్వహణ కమిటీ అంకితం చేసింది. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కె ఆంథోనీ , మాజీ డీఎస్పీ జి.రవికుమార్, ఎం.రాంబాబు, కె.శ్రీనివాసరావు, గాయని రాజ్యలక్ష్మి, పి.ఇర్మియా, జె.శ్రీనివాస్, జి.వెంకట్రావు కళా కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ గీసిన చిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వజ్రగిరి జస్టిస్ దంపతులను సన్మానిస్తున్న కళాకారుల బృందం

బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి పూల మాలలేస్తున్న వైవి సుబ్బారెడ్డి, కోటి తదితరులు

ఘంటసాల, బాలు విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - నరసరావుపేట

కళామ్మ తల్లి ముద్దు బిడ్డలు ఘంటసాల వెంకటేశ్వరరావు, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ భువనచంద్ర టౌన్‌హాలులో గుర్రం జాషువా కళా వేదిక వద్ద నరసరావుపేట కళా వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్, కృష్ణ, సినీ రచయిత అనిశెట్టి సుబ్బారావు, సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు చిత్ర పటాలకు పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఘంటసాల, ఎస్పీలు తెలుగుజాతికి గర్వకారణమని కొనియాడారు. అనంతరం ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలుగు కళా వేదిక గురించి ప్రముఖ కవుల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకులు కోటి, కళావేదిక కార్యనిర్వహణాధికారి పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో ఘట్టమనేని కృష్ణ కళావేదికపై నిర్వహించిన సంగీత విభావరి ఎంతగానో ఆకట్టుకుంది.

శఖ పురుషులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు

ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి: నిత్యం దళితుల కోసం పని చేస్తున్నామని చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం దళితపేటల్లో నివశిస్తున్న పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో కొట్టే కరుణాకరరావు అధ్యక్షతన సిపిఎం పట్టణ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే, టెలికాం, ఓడరేవులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెబుతుందన్నారు. రాజధాని నిర్మాణం చేయకుండా మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి ప్రజల దృష్టిని మరలి స్తున్నారని విమర్శించారు. ఈ నెల 6వ తేదీన ఎంబి విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.భావన్నారాయణ, పట్టణ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్ యూనియన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- మంగళగిరి

ఏపీ మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నిక (సిఐటియు)మంగళగిరి పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది.సమావేశానికి మున్సిపల్ వర్క్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్షులు పేరం పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా మంగళగిరి తాడేపల్లి, మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ యూనియన్ ప్రధానకార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ ప్రధానకార్యదర్శి ఏనుగుల కమలాకర్, మున్సిపల్ పట్టణ ఉపాధ్యక్షులు కటారి పరమేశ్వరావు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్లులకు కనీస వేతనాలు18,500 పెంచాలలని, ఈఎస్ఐ,ఈపిఎఫ్‌లు సక్రమంగా అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిఎల్ సెలవులు,ఆదివారం సెలవులు ఇవ్వాలని కోరారు.అనంతరం మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ పట్టణ కమిటీను ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఏనుగుల కమలాకర్,అధ్యక్షులుగా గండికోట ఫనేంద్ర,ఉపాధ్యక్షులుగా కర్నాటి విజయకుమార్, ప్రధానకార్యదర్శిగా వడ్డే రవిచంద్ర, సహాయ కార్యదర్శిగా యర్రంశెట్టి మల్లేశ్వరావు, కోశాధికారిగా యర్రంశెట్టి సాయికుమార్, కమిటీ సభ్యులుగా ముద్రబోయిన ప్రసాద్, పేరం శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కార్మికుల జీతాల్లో కోతలు విధించడం సరికాదు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి

సమావేశంలో మాట్లాడుతున్న వై.నేతాజి

ప్రజాశక్తి-తాడేపల్లి: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న మున్సిపల్ రంగంలోని ఇంజనీరింగ్, తదితర విభాగాల కార్మికులకు వివిధ కారణాలు చెప్పి ప్రభుత్వం వారి జీతాల్లో కొతలు విధించడం సరికాదని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం తాడేపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి డివి భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనాలు నిర్వహించనందున 50 లక్షల మంది కార్మికులు నిజ వేతనాలు అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేయడానికి సంబంధించి యజమానులు నిరాకరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మూడు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతన సలహా బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అసంఘటితరంగంలో పని చేస్తున్న షాపింగ్ మాల్స్, మందుల తయారీ, పెట్రోల్ బంక్‌లు తదితర సంస్థలన్నింటిలోనూ కనీస వేతనాలు అమలు చేయడంలేదన్నారు. 15ఏళ్లుగా కనీస వేతనాలు నిర్ణయించకపోవడం చాలా అన్యాయమని విమర్శించారు. నిత్యం కార్మికుల పక్షపాతి అని చెప్పుకుంటున్న పాలకపార్టీలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు బి.వెంకటేశ్వరరావు, బాబురావు, వెంగయ్య పాల్గొన్నారు.

8న సిఐటియు పట్టణ మహాసభ

ఈ నెల 8వ తేదీన ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు తాడేపల్లి పట్టణ 8వ మహాసభ జరుగుతుందని పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ఓ ప్రకటనలో తెలిపారు

సమాజంలో మార్పునకు చదువు దోహదం

విద్యార్థికి స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న కె.ఎస్ లక్ష్మణరావు

రూ.9.85 లక్షల స్కాలర్షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

చదువు సమాజంలో మార్పు తీసుకొస్తుందని విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్సీ కేఎల్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎల్ఎం పాఠశాలలో పెదనందిపాడు ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ వారు పేద విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్కాలర్ షిప్‌లు అందజేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నేడు ఐఏఎస్ అధికారులంతా కూడా చాలా నిరుపేద కుటుంబాల నుండే వచ్చినవారని నేటి విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు వ్యవసాయపరంగా వ్యాపార పరంగా అభివృద్ధి లేని ప్రాంతంలో పెదనందిపాడు ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ వారు విద్య పట్ల మక్కువ గల పెదనందిపాడు; పత్తిపాడు; కాకుమాను; పర్చూరు; మండలాలలోని నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందజేసి వారిని ఆదుకోవడం హర్షణీయమన్నారు. ఈ ప్రాంతం వ్యవసాయపరంగా అభివృద్ధి చెందేందుకు నల్ల మడ రైతు సంఘం, ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే విషయంలో ఈ సమస్యను తాను పదేపదే కలెక్టర్ దృష్టికి తీసు కెల్లాడంతో భూసేకరణకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈరోజు 90 మంది విద్యార్థులకు 6.85 లక్షలు చెక్కులను సొసైటీ వారు లక్ష్మణరావు ద్వారా విద్యార్థులకు అందజేశారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు నేతృత్వంలో ఈ సొసైటీ స్థాపించి పేద విద్యార్థులు సహాయం చేస్తున్న నిర్వాహకులను పేరుపేరునా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి విద్యుత్ డి ఈ ఎం కష్ణ సొసైటీ అధ్యక్షులు దాసరి శేషగిరిరావు సెక్రెటరీ అరవపల్లి కష్ణమూర్తి ట్రెజరర్ కె వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ ఎల్. ఎం పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దన నాగరాజుకుమారి గేరా మోహన్ రావు సొసైటీకి సహకరిస్తున్న పలువురు దాతలు పాల్గొని విద్యార్థులకు చెక్కులు అందజేశారు

విద్యారంగం అభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

యుటిఎఫ్ వట్టిచెరుకూరు మండల కమిటీ ఎన్నిక సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సీతారామాంజనేయులు దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

ప్రజాశక్తి - గుంటూరు : విద్యారంగంలో ప్రభుత్వాలు చేపట్టే ఏ సంస్కరణైనా విజయవంతం కావాలంటే ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ వట్టిచెరుకూరు మండల నూతన కౌన్సిల్ సమావేశం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాల యంలో ఆదివారం నిర్వహి ంచారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో 'ఉపాధ్యాయుల పాత్ర కీలకం' అనే అంశాన్ని విషయాన్ని విస్మరించి అంత మా ఇష్టం అనే ఏకపక్ష ధోరణిలో నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంటోందని, దీనివల్ల మంచి ఫలితాలు ఎప్పటికీ రావనే విషయాన్ని ప్రభుత్వం గురించాలని సూచించారు.యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల సాచివేత ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ ప్రతినెలా జీతాల కోసం ఉపాధ్యాయులు రోడ్లు ఎక్కాల్సిన దుస్థితి ప్రభుత్వం కల్పిస్తోందని, 5వ తేదీ వచ్చినా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వట్టిచెరుకూరు మండలం నూతన కమిటీ ఎన్నికకు జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షునిగా డి.ఆదం సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా జె.రమేష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వి.సీతారా మాంజనేయులును సమావేశంలో సత్కరించారు. సీనియర్ నాయకులు పి.హనుమం తరావు, జిల్లా కార్యదర్సులు సిహెచ్. ఆదినారాయణ ఎమ్‌డి.షకీలాబేగం, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.గురుబ్రహ్మం, కె.రంగారావు, శివయ్య, యామిని, ప్రతాపరెడ్డి, మల్లేశ్వరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రైతులు పండించిన ధాన్యాన్ని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. పంట పొలాల్లో రైతులను వివరాలు అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ దాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందనే పేరుతో వ్యవసాయ అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు తాత్పర్యం చేస్తున్నారని అన్నారు. దీనివలన రైతాంగం ఆందోళనకు గురై, ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఒకవైపున అల్పపీడనం ఏర్పడి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో, ధాన్యం రైతుల్లో భయాందోళన మొదలైందని అన్నారు. తక్షణమే ధాన్యం రైతులను ఆదుకునేందుకు, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు మేడూరి పాములు, పల్లపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటిరెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి- మంగళగిరి

సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి జొన్నల కోటిరెడ్డి సంస్మరణ సభ సోమవారం ఉదయం 10 గంటలకు నంబూరు గ్రామంలోని నన్నపనేని ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని పెదకాకాని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. కోటిరెడ్డి 1936 సంవత్సరంలో నంబూరు గ్రామంలో జన్మించారని తెలిపారు. గ్రామంలో ఆనాడు సీనియర్ కమ్యూనిస్టుగా ఉన్న కృష్ణమూర్తి ప్రేరణతో ఉద్యమంలోకి కోటిరెడ్డి వచ్చారని తెలిపారు. తొలుత బాల సంఘంలోనూ, గుంటూరులో జగన్నాథం ప్రేరణతో విద్యార్థి ఉద్యమంలో పని చేశారని తెలిపారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. యూటీయాబ్ నిర్మాణం నుండి జిల్లాలోనూ, మంగళగిరి ప్రాంతంలోనూ ఉపాధ్యాయ ఉద్యమ అభివృద్ధికి కషి చేశారని తెలిపారు. నంబూరు గ్రామంలో పార్టీ సభ్యులుగా చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గ్రామంలో దీర్ఘకాలంగా సిపిఎం శాఖ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా పొందారాని తెలిపారు. సోమవారం జరిగే సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు, గుంటూరు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎం కళాధర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ, సిపిఎం గుంటూరు మాజీ జిల్లా కార్యదర్శి ఈద మాధవరెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, సిపిఎం సభ్యులు సానుభూతిపరులు, యుటిఎఫ్ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నివాళులర్పిస్తున్న నాయకులు ఇన్‌సెట్‌లో అప్పలస్వామి

సిఐటియు కార్యకర్త అప్పలస్వామి మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి ఆటోస్టాండ్ సిఐటియు యూనియన్ కార్యకర్త అప్పలస్వామి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ఆటో స్టాండ్ యూనియన్‌ను బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారని స్థానిక సిఐటియు నాయకులు తెలిపారు. అప్పలస్వామి మృతికి సిఐటియు నాయకులు రూబెన్, కరుణాకరరావు, ఎల్.సత్యం, ప్రభాకరరావు నివాళులర్పించారు.

జెండావిష్కరిస్తున్న నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం జెండావిష్కరణ

ప్రజాశక్తి -మంగళగిరి : ఈనెల 8వ తేదీ నుండి జంగారెడ్డిగూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య కోరారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో వ్యవసాయ కార్మిక సంఘాన్ని జెండాను సంఘం నాయకులు ఈ కాటమరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్ర, నాగేష్, సాంబయ్య, రాజు, మోహన్ రావు, దుర్గారావు పాల్గొన్నారు.

దుగ్గిరాల: ఈనెల 8,9,10 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని చిలువూరు గ్రామంలో పంచాయతీ సభ్యులు ఎం. దుర్గా ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్మికులు ఐక్యంగా ఉద్యమించి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జట్టి బాలరాజు, వి సాంబశివరావు, జి బాలచంద్రుడు, కే భిక్షాలు, ఆర్ పాపా, కె శ్యామల, పాపమ్మ, భూషణం తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో రూ.2.20 కోట్లతో టిటిడి కళ్యాణ మండపం

ప్రజాశక్తి - రొంపిచర్ల

రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఉన్న పురాతన దేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆదివారం ఆయన పర్యటించారు.గ్రామానికి విచ్చేసిన ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో రూ.2.20 కోట్లతో నిర్మించనున్న టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి, శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బొడ్డురాయి సెంట ర్‌లోని శ్రీ తిరుపతమ్మ తల్లి ఆలయ ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి అధ్యక్షత వహించారు. వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు వేల పురాతన ఆలయాలను పునరుద్ధరణ చేయాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ఇప్పటి వరకు సుమారు 600 ఆలయాలు పునరుద్ధరణ చేసినట్లు చెప్పారు. మిగిలిన ఆలయాలను ఏడాదిలోపు పూర్తి చేస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులో తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి అండగా నిలవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించిన వై.వి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వచ్చే ఏడాది జూన్ నాటికి కేంద్రీయ విద్యాలయమును అందుబాటులోకి తీసుకువస్తామని, జలమిషన్ స్కీమ్ ద్వారా గ్రామంలో రూ.4 కోట్ల నిధులతో ఇంటింటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని చెప్పారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనం తరం వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ప్రసంగించారు. మండలంలో బుచ్చిపాపన్నపాలెంలో పర్యటించి టిటిడి నిధులతో నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పి.రవీంద్రబాబు, సర్పంచ్ టి.జయమ్మ, ఎంపిటిసి టి.శ్రీనివాసరావు, వి.ఆర్.ఓ పి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టిటిడి కళ్యాణ మండపం శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి. చిత్రంలో ఎంపి లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు

వైకుంఠపురం ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-అమరావతి

వైకుంఠపురంలో స్వయంభూగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వైవి సుబ్బారెడ్డి అన్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆహ్వానం మేరకు నియోజకవర్గం లోని అమరావతి మండలం వైకుంఠపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. అనంతరం మీడియాతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ, వైకుంఠపురంలో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించాలని, ఆలయ అభివృద్ధికి టీటీడీ తరపున సహకారం అందించాలని ఎంపి లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే శంకరరావు చాలాసార్లు విన్నవించారని చెప్పారు. అత్యంత ప్రాచీన చరిత్ర గల ఆలయం భక్తులకు అందుబాటులో లేకుండా శిథి లావస్థలో ఉండటం బాధాకరమన్నారు. ఆలయాన్ని టిటిడి నేతృత్వంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. త్వరలోనే ఒక ఇంజినీరింగ్ టీమ్‌ను పంపించి పరిశీలన జరుపుతామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం రోడ్డు మార్గాన్ని కూడా ప్రభుత్వం తరపున అభివృద్ధి చేస్తామన్నారు.

దంత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని సంతగుడిపాడులోని డాక్టర్ కోసూరి సుబ్బారావు ఇంటి వద్ద ఆదివారం నరసరావుపేటకు చెందిన ఆర్ఆర్ హాస్పిటల్, అంజనీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత మెగా వైద్యశిబిరమునకు విశేష స్పందన లభించింది. వైద్యశిబిరాన్ని కోసూరు నాగేశ్వరరావు ప్రారంభించారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చింతగుంట అజయ్‌రెడ్డి, పొన్నపాటి కొండారెడ్డి పాల్గొని వైద్య సేవలందించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక ఉన్నత పాఠశాల బాల బాలికలు, గ్రామ ప్రజలు వైద్య సేవలను వినియోగించు కున్నారు. దంత వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంజనీ హాస్పిటల్ అధినేత కొం డారెడ్డి మాటాడుతూ తన స్వగ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

పింఛన్ల పంపిణీలో అశ్రద్ధ తగదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట అధికారులకు పెన్షన్ల పంపిణీలో శ్రద్ధ లేదని,ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు నిద్రపోతున్నారని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం విమర్శించారు. స్థానిక నవతరం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్‌లో ఇవ్వాల్సిన పెన్షన్లు పట్టణంలో ఎవరికీ ఇంత వరకు పంపిణీ చేయక పోవడం దురదృష్టకరమన్నారు. మొదట్లో పెన్షన్లు ఇంటింటికి తిరిగి తెల్లవారుజామునే పంపిణీ చేశారన్నారు. నేటి సాయంత్రానికి అయిన పెన్షన్లు పంపిణీ చేయకపోతే మున్సిపాలిటీనీ ముట్టడిస్తామని హెచ్చరించారు.

బాలల హక్కులు- నాయకత్వ లక్షణాలపై అవగాహన

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆవరణలో బాలల హక్కులు నాయకత్వ లక్ష ణాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్ పన్ బచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాల లకు బాలల హక్కులు నాయకత్వ లక్షణాలు గురించి అవ గాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిశోర బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.

బిసి సాధికారిక సమితి సభ్యుల నియామకంపై హర్షం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా, రాష్ట్ర బీసీ సాధికారక సమితి (పద్మశాలి) రాష్ట్ర సభ్యుడిగా దామర్ల మనోహర్, రాష్ట్ర బీసీ సాధికారక సమితి రాష్ట్ర సభ్యుడిగా నూర్ బాష(దూదేకుల), రాష్ట్ర సభ్యుడిగా ఎస్.వి. సాయిబాబుల నియామకంపై చిలకలూరిపేట నియోజకవర్గ టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పండరీపురంలోని తన నివా సంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లా రావును కలిశారు. పుల్లారావుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

మరపురాని నేత కొణిజేటి రోశయ్య

ప్రజాశక్తి-మాచర్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం రోశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదమూడు సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో గొప్పవని కొని యాడారు. రాజకీయాలలో ఎన్నో పదవులు అలంకరించిన రోశయ్య ఆ పదవులన్నింటికీ వన్నెతెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి. రఘురాంరెడ్డి, మాజీ ఛైర్మన్ టి. కిషోర్, వైస్ ఛైర్మన్ పి.నరసింహా రావు, కౌన్సిలర్లు పి.శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఎం.వాసు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

ఎన్ని గేట్లు ఉంటాయో కూడా మంత్రికి తెలియదు : టిడిపి

ప్రజాశక్తి- నరసరావుపేట

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు టిడిపి హయాంలోని 70% పూర్త య్యాయని మూడున్నర ఏళ్ల కాలంలో వైసిపి హయాంలో ప్రాజెక్టుకు సంబంధించి ఏం పనులు చేశారో పునః సమీక్షించుకోవాలని ప్రగల్బాలు పలకడం మాను కోవాలని టిడిపి కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం టిడిపి పల్నాడు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు ఎన్నిగేట్లు ఉంటాయో కూడా తెలియని అంబటి రాంబాబు జలవనరుల శాఖ మంత్రి కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని ఎద్దేవా చేశారు. కేంద్రం చేపట్టిన పదహారు ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రాజెక్టు కనీసం పదిహేను శాతం కూడా పూర్తికాలేదన్న విషయం మంత్రికి తెలియక పోవడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రాజెక్టు పనులను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. 2021 మార్చి లోపు పోలవరం పూర్తి చేసి నీళ్లందిస్తామని అసెంబ్లీ సాక్షిగా నాడు మాట్లాడిన మంత్రి అనిల్‌కుమార్ రైతులకు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు హయాంలోనే 70 శాతం పూర్తయిందని కేంద్ర జల వనరులశాఖా మంత్రి పార్లమెంటులో ప్రకటించిన విషయాన్ని అంబటి గ్రహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నన్ షరీఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నేత కె.శ్రీనివాసరావు



పెదకూరపాడు సర్పంచుల సంఘం అధ్యక్షునిగా అనిల్

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా హుస్సేనగరం గ్రామానికి చెందిన మాగులూరి అనిల్‌కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సర్పంచుల సమావేశం జరిగింది. ఎన్నిక అనంతరం అనిల్ ను సత్కరించారు. సమావేశంలో ఎంపిపి మీరయ్య, మాజీ ఎంపిపి సాంబి రెడ్డి, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సాగరమాత ఆలయంలో భక్తుల ప్రార్థనలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక సాగరమాత ఆలయంలో ఆదివారం సందర్శకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ సందేశం ఇచ్చారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సాగరమాత ఆలయ విచారణ గురువు హదయకుమార్ అన్నారు. అనంతరం దివ్యబలి పూజ నిర్వహించారు.

8వ తేదీతో కొత్త ఓటర్ల నమోదు పూర్తి

స్పెషల్ క్యాంపెయిన్‌పై సమీక్షించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు ఆదివారం 18, 19 సంవత్సరాలు గల కొత్త ఓటర్ల నమోదుకు నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహణపై ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత మాసం 9న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని, ఆ మేరకు ఈనెల 8వ తేదీకి ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందన్నారు. కావున బిఎల్‌ఓలు వారి పోలింగ్ స్టేషన్ పరిధిలోని నిర్దేశించిన వయస్సుగల అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. అలాగే చనిపోయిన ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేందుకు, డబుల్ ఎంట్రీ ఉన్న వారి పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 7 విశ్వవిద్యాలయాలు, 264 కాలేజీలు, 181 ఇంటర్మీడియట్ కాలేజీలలో 18 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగి వారిని, మిగిలిన ఏజ్ గ్రూప్ వారిపై దృష్టి పెట్టి ఓటరుగా నమోదు చేసేందుకు కాలేజీ అంబాసిడర్లను, నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటరుగా నమోదు చేయించుకునేందుకు ప్రతి కాలేజీలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ యాప్ ద్వారా అర్హత కలిగిన వారు ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ నుండి నమోదు చేసుకునేందుకు కూడా వెసులుబాటు ఉందన్నారు. డిసెంబర్ 8వ తేదీతో ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి అవుతున్నందున బిఎల్‌ఓలు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రత్తిపాడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని నల్లపాడులో పోలింగ్ స్టేషన్ నెంబర్ 64, 65, 71, 74 వరకూ పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను, ఫారం-6, 7, 8లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులు, సంబంధిత డాక్యుమెంట్లు భద్రంగా ఉంచుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్‌తోపాటు, గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ సాంబశివరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఆవులతో ట్రాఫిక్ సమస్యలు

నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

గో సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గోపరివార్ జె.ఏ.సి ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ గోవులను అక్రమంగా రవాణా చేసే వారిని అడ్డుకునే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. గుంటూరు నగరంలో వీధుల వెంట తిరిగే ఆవులు అధికంగా ఉన్నాయని, వాటి కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, వాహనాలకు అడ్డు వచ్చి ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని అంతేకాక కాక, రోడ్లపై తినకూడని పదార్థాలు తిని అవి అనారోగ్యాల పాలవుతున్నాయని తెలియచేశారు. కావున రోడ్లపై తిరిగే ఆవులను జిఎంసి ఏర్పాటు చేసిన షెడ్డుకు తరలించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, శివ స్వామిజి పాల్గొన్నారు.

రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు

కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-తెనాలి : మాజీ సిఎం,తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి సభను పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బోస్ రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాస్కరుని శ్రీనవాసరావు మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య నిస్వార్ధ రాజకీయాలకు ప్రతిభింభంగా నిలిచేవారని,ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఎం.శేషాచలం, డి. శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం. హరిప్రసాద్, కొల్లా గుర్నాధగుప్తా, సాయి, నాగరాజారావు పాల్గొన్నారు.

స్థానిక లక్ష్మీ డీలక్స్ కూడలిలోని వైశ్య విద్యానిధి భవనంలో రోశయ్య వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పెండేల వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ దేశు యుగంధర్, పి.సుబ్బారావు, కె.శ్రీనివాస్, తాతా శ్రీనివాస్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై ఐక్య పోరాటాలు

రైతు, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమాశంలో వక్తలు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

రైతుల సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్‌టేబుల సమావేశం పిలుపునిచ్చింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు - ప్రభుత్వ వైఖరి అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్తపేట, మల్లయ్యలింగం భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంచుమాటి అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మయ్య, ఏరువాక రైతు సంఘం నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్‌జీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, రైతు నాయకులు ముప్పాళ్ళ శివశంకరరావులు పాల్గొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రసంగించారు. ప్రభుత్వ విధానాల కారణంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకు పోయిందని, కార్పొరేట్ వ్యసాయాన్ని తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్రానికి వత్తాసు పలుకుతూ వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు బిగిస్తున్నాడని అన్నారు. జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, పంటలు వేయటానికి కూడా భయపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. ఈనెల 12న సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయాల వద్ద చేస్తున్న ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఎఐటియుసి నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, ఏఐఎస్‌ఎఫ్ నగర కార్యదర్శి బండారపు యశ్వంత్ శశి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా తాగునీటి విషయంలో, పరిసరాల పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎంజిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మెట్టు స్వప్నప్రియాంక అన్నారు. ఆదివారం అరండల్‌పేటలో అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ స్వప్నప్రియాంక మాట్లాడుతూ కరోనాను ధైర్యంగా ఎదుర్కొన్న వారికి ఇప్పుడొస్తున్న చిన్న, పెద్ద ఆరోగ్య సమస్యలు లెక్కలోనివి కావని, విల్ పవర్‌తో వాటిని ఎదుర్కొనగలరని అన్నారు. వైరల్ ఫీవర్స్, జలుబు, దగ్గులాంటి వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూసుకోవటం, చల్లగాలిలో తిరగకుండా ఉండటం, పడని వస్తువులు మానేయటం చెయ్యాలన్నారు. అనంతరం డాక్టర్ స్వప్న ప్రియాంకను అవగాహన సభ్యులు సన్మానించారు. కార్యక్రమానికి కళ్యాణం చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, డాక్టర్ రామచంద్రరావు, చందూహనుమా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ మెట్టు స్వప్న ప్రియాంక

పోలీసు ఉద్యోగాలపై 7న అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రముఖ కోచింగ్ సెంటర్ అయిన జాషువా ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఆంధ్రా లూథరన్ బీఈడీ కళాశాలలో డిసెంబర్ 7న ఉదయం 10 గంటలకు ఉచిత అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ జాషువా తెలిపారు. గుంటూరు నగరంలోని బ్రాడీపేట 3/1లో జాషువా ఇనిస్టిట్యూట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు హాజరై అభ్యర్థులకు ఉద్యోగార్జనలో పలు కీలక సూచనలను అందిస్తారన్నారు. అంతేకాక గత పరీక్షలు, నోటిఫికేషన్ల ఆధారంగా రూపొందించిన సిలబస్ కాపీ, అర్థమెటిక్ వర్క్ బుక్‌ను ఉచితంగా అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దొప్పలపూడి కిరణ్, పి.టి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సాయం అందచేస్తున్న వాసవి క్లబ్ బృందం

పేదలకు అన్నదానం, ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తెనాలి

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, దాని అనుబంధ సంస్థలైన వాసవి క్లబ్ కింగ్స్. జన్ నెక్ట్స్ కింగ్స్ సంస్థల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, విభిన్న ప్రతిభావంతులకు ఆర్థిక చేయూతనందించారు. స్థానిక బోస్‌రోడ్డులోని గీతా మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శభరి వృద్ధాశ్రమం నిర్వాహకులు కొల్లా ధర్మకుమార్ మాట్లాడుతూ స్వతహాగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వాసవి క్లబ్ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సమాజ శ్రేయస్సును కాంక్షించి చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. అనంతరం జెన్ నెక్ట్స్ కింగ్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో క్లబ్‌మాజీ అధ్యక్షురాలు ఎంఎస్ పార్వతి, ఏకె మురళీ, ఎం.సుబ్బారావు, సుమన్, సిహెచ్ మోహనరావు పాల్గొన్నారు.

దేవిడ్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ బృందం

రచయిత కనపర్తి దేవిడ్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ రచయిత, పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు కనపర్తి దేవిడ్‌ను ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీ ఆదివారం రాత్రి సత్కరించింది. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌సారథ్యంలో ఏడాది పాటు ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో ఆదివారం రాత్రి స్థానిక కొత్తపేట పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో ఎన్టీఆర్ రాజనీతిజ్ఞత అంశంపై గల్లా మధుసూధనకుమార్, చందలూరి వెంకట్రావ్ ప్రసంగించారు. అనంతరం కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా కనపర్తి దేవిడ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరావు, మాదల కోటేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస్, ఎం.రాఘవరావు, జగన్, డి.భాస్కర్ ఎ.వెంకటేశ్వరరావు, దర్శకులు కనపర్తి రత్నాకర్, న్యాయవాది కె.మధుకర్, బెన్హర్, ప్రకాష్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజలకు కష్టాలు : టిడిపి

ప్రజాశక్తి- మంగళగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్న కాలంలో ప్రజలు కష్టాలు పడుతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు అన్నారు. ఆదివారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో పట్టణ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ నాయకులు షేక్ రియాజ్ అధ్యక్షత వహించారు. రాజు మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు పగలగొట్టి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. నీటి మీటర్లు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న కాలంలో టిడిపి ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలో ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, ఏ నాగబాబు, షేక్ హుస్సేన్, ఈసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముత్యాలరావు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగిస్తే ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు ప్రయత్నాలను విరమించుకోవాలని, ఈ చర్యను పూర్తిగా ఖండిస్తున్నామని ది గుంటూరు మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.ముత్యాలరావు అన్నారు. ఆదివారం యూనియన్ గుంటూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సమావేశం పూనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చేముందు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగించాలని నిర్ణయించటం దారుణమని, ఇది ఉద్యోగుల్ని వంచించటమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్క్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఇంజినీరింగ్ విభాగం కో-కన్వీనర్ లలిత, నాయకులు ప్రసాద్, సత్యవేలు పాల్గొన్నారు.

హింసలేని సమాజం మహిళల హక్కు

సుందరయ్య నగర్‌లో ఐద్వా ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలపై జరుగుతున్న అత్యాచాలను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక అడవి తక్కెళ్లపాడు, సుందరయ్య నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నగర అధ్యక్షులు జి.రమణ మాట్లాడుతూ హింసలేని సమాజం మహిళల హక్కు అని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై, చిన్నారులపై హింస పెరిగిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ చట్టం అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం మద్యాన్ని నియంత్రించకుండా, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా, ఓట్ల కోసం మాత్రం మహిళల వద్దకు వచ్చి మీరు మా అక్క చెల్లెలు అని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. చట్టాలు గట్టిగా అమలు చేసినప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుందరయ్య నగర్ కమిటీ అధ్యక్షులు ఖాజాబి, నాయకులు నాగలక్ష్మి, నూర్జహాన్, ఆదిలక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు

జ్ఞాన దివ్య తెనాలి ప్రాంతానికే గర్వకారణం

ప్రజాశక్తి-తెనాలి

పవర్‌లిఫ్టింగ్‌లో రాణిస్తున్న జ్ఞానదివ్య తెనాలి ప్రాంతానికే గర్వకారణమని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ చందు రామారావు అన్నారు. ఇటీవల న్యూజిలాండ్ రాజధాని ఆక్లాండ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పవర్ లిఫ్టింగ్‌లో పాల్గొన్న జ్ఞానదివ్య మూడు బంగారు పతకాలు సాధించింది. మండలంలోని కఠెవరానికి చెందిన జ్ఞానదివ్యను స్థానిక కొత్తపేట ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఆదివారం శ్రీ కృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న జ్ఞానదివ్య చిన్నవయసులో పవర్ లిఫ్టింగ్‌ను ఎంచుకుని రాణించటం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో ప్రియదర్శిని విద్యాసంస్థల్లో ఆమె ఉన్నత చదువుకు ఉచితంగా ప్రోత్సహిస్తామన్నారు. తనవంతు సాయంగా రూ.5 వేలను అందించగా నిర్వాహక సంస్థ రూ.5 వేలను జ్ఞానదివ్యకు ప్రోత్సాహకంగా అందించారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ సభ్యులు తాడికొండ చిన్నబ్బాయి, బొల్లిముంత అమరేశ్వరరావు, బి.కృష్ణారావు, బర్మా రామకోటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి అడపా సంపత్‌రాయుడు, విష్ణుమొలకల శివన్నారాయణ పాల్గొన్నారు.

జ్ఞానదివ్యను అభినందిస్తున్న ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ రామారావు

వరి దిగుబడులపై వానల దెబ్బ

- వర్షాలకు దెబ్బతిన్న గ్రామాల్లోనే దిగుబడి తగ్గుదల
- ముమ్మరంగా పంటకోత ప్రయోగాలు
- కొనసాగుతున్న వ్యవసాయ కమతాల గణన
- ప్రజాశక్తితో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖాధికారి శేషశ్రీ

గుంటూరు జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి పి.శేషశ్రీ

గుంటూరు జిల్లాలో వ్యవసాయ దిగుబడులు వివరాలను నమోదుకు పంట కోతల ప్రయోగాలు ముమ్మరంగా నిర్వహి స్తున్నట్టు జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి పి.శేషశ్రీ తెలిపారు. వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో తక్కువ దిగుబడులు వస్తున్నా యని, వర్షాల ప్రభావం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం దిగుబడులు ఆశాజన కంగా ఉన్నాయని చెప్పారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వివరించారు.

పంట కోతల ప్రయోగాలు ఎలా చేస్తారు?

జిల్లాలో మొత్తం రెవెన్యూ గ్రామాల్లో ప్రయోగాలు చేస్తు న్నాం. వరి సాగు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మండలానికి ఒకటి లేదా రెండు గ్రామాల్లో చేస్తాం. సర్వే నెంబర్ల వారీగా భూమిని ఎంపిక చేస్తాం. ఎకరా విస్తీర్ణంలో సాగు చేసిన భూమిలో ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పుతో కోత కోస్తాం. అక్కడికక్కడే ధాన్యం నూర్పిడి చేసి తూకం వేస్తాం. వచ్చిన దిగుబడిని మొత్తం ఎకరాకు కలిపి లెక్కిస్తాం.

ప్రయోగాలు ఎన్నిచోట్ల జరుగుతున్నాయి? ఎప్పటి వరకు కొనసాగుతాయి?

జిల్లాలో 222 రెవెన్యూ గ్రామాలు, 119 యూనిట్ల పరిధిలో 512 చోట్ల పంట కోత ప్రయోగాలు జరుగుతున్నాయి. పెదనందిపాడు, గుంటూరు పశ్చిమ, మేడికొండూరు, తుళ్లూరులో మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నాం. మొత్తం 512 చోట్ల నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 80 వరకు నిర్వహించాం. జిల్లాలో చాలాచోట్ల ఆలస్యంగా సాగు వల్ల కోతలకు ఇంకా కొన్ని గ్రామాల్లో పైరు సిద్ధం కాలేదు. అందువల్ల జాప్యమైంది. మొత్తంగా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ప్రయోగాల నిర్వహణలో పాల్గొనే అధికారులు?

వ్యవసాయ శాఖ, ప్రణాళిక అర్థగణాంక శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు, బీమా కంపెనీ ప్రతినిధి పాల్గొంటారు. ఈ ప్రయోగాలన్నీ ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో పంపుతాం. బీమా కంపెనీల ప్రతినిధులు అన్ని గ్రామాలకు వస్తున్నారు. దిగుబడి వివరాలు వారు కూడా తెలుసుకుంటున్నారు.

ఇప్పటి వరకు చేసిన ప్రయోగాలు దిగుబడి ఎలా ఉంది?

వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో చాలా తక్కువ దిగుబడి వచ్చింది. సాధారణ పరిస్థితులున్న ప్రాంతాల్లో దిగుబడి బాగా వస్తోంది. అత్యల్పంగా 15-20 బస్తాలు ఉండగా అత్యధికంగా 35-40 బస్తాల వరకు వస్తోంది.

సాగు కమతాల గణన ఎలా ఉంది?

రెవెన్యూ, ప్రణాళిక అర్థగణాంక శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన 11వ సాగు కమతాల గణన చేపట్టాం. ఈ గణన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 11వ వ్యవసాయ గణన ద్వారా పొలం సొంత దారుడు, కౌలు దారుని వివరాలు నమోదు చేస్తారు. మొదటి దశలో కమతాల వారీగా విస్తీర్ణం, సామాజిక వర్గాల, సాగుదారుల లింగ భేదముల వివరాలను నమోదు చేస్తాం. ప్రతి ఐదేళ్లకోసారి ఈ సర్వే జరుగుతుంది. ఈ గణన ద్వారా వ్యవసాయ కమతాల స్వరూప స్వభావాలు, కమతముల సంఖ్య, వాటి విస్తీర్ణం, భూ వినియోగంపై వస్తున్న మార్పులను ఈ సర్వేలో నమోదు చేస్తారు. వెబ్‌ల్యాండ్ ద్వారా ఉన్న వివరాలతో రెవెన్యూ శాఖ వివరాల నమోదు ప్రారంభించింది.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

నేడు సత్తెనపల్లిలో 'స్పందన'కు కలెక్టర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొంటారని తహశీల్దార్ కె.నగేష్ తెలిపారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమస్యలేమైనా ఉంటే విన్నవించాలని సూచించారు.